الطهارة والصلاة ـ تلغو

శుద్ధి - నమాజ్

شعبة توعية الجاليات بالزلفي

هاتف: ٤٢٣٤٤٦٦ ٠٦ فاكس: ٤٢٣٤٤٧٧ ٠٦ ص.ب: ١٨٢

60

أحكام الطهارة والصلاة

أعده وترجمه للغة التلغو

شعبة توعية الجاليات في الزلفي

الطبعة الثانية: ٢/١٤٢٣ هـ.

ح المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات بالزلفي ، ١٤٢٠هـ

فهرسة مكتبة الملك فهد الوطنية أثناء النشر

المكتب التعاوني للدعوة والإرشاد وتوعية الجاليات (الزلفي)
أحكام الطهارة والصلاة - الزلفي.
٣٢ ص ؛ ١٢ × ١٧ سم
ردمك : ٣ - ٥٣ - ٨١٣ - ٩٩٦٠
(النص بلغة التلجو)
١- الطهارة (فقه إسلامي)　٢- الصلاة　أ- العنوان
ديوي ٢٥٢,١　٢٠/٠٨٨٣

رقم الايداع ٢٠/٠٨٨٣
ردمك : ٣- ٥٣- ٨١٣ - ٩٩٦٠

الصف والإخراج: **شعبة توعية الجاليات في الزلفي**

విషయ సూచిక

క్ర		పేజి
1	పరిశుభ్రత - అపరిశుభ్రత	5
2	"నజాసత్" ఆదేశాలు	6
3	మల మూత్ర విసర్జన	6
4	వుజు	8
5	వుజు చేయు పద్ధతి	8
6	వుజు విధానం చిత్రాల్లో	9
7	మేజోళ్ళపై "మసా" చేయడం	10
8	వుజు భంగము చేయుకార్యాలు	10
9	స్నానము	10
10	"జునుబి"పై నిషిద్ధమున్న....	11
11	"తయమ్ముమ్"	11
12	"తయమ్ముం" చేయు విధానం	12
13	నమాజ్	12
14	నమాజ్ సమయాలు	13
15	నమాజ్ విధానము	13
16	నమాజ్ విధానం చిత్రాల్లో	19
17	"మసూృఖ్"	20
18	నమాజును భంగము	20
19	నమాజు లో మరచి పోవుట.	20
20	నమజ్ యొక్క "వాజిబాత్"	21
21	నమాజ్ యొక్క రుకున్ లు	21
22	నమాజ్ తరువాత పఠించ....	22
23	సున్నతె ముఅక్కద	24
24	సామూహిక నమాజప్పుడు	24
25	పంక్తుల విషయము	25
26	ఖుత్ర్	26
27	"జమత్"	26
28	వ్యాధి గ్రస్తుని నమాజు	27
29	జుమా నమాజు	28
30	జుమా ప్రత్యేకతలు	28
31	పండుగ నమాజు	30
32	జనాజ నమాజ్	31
33	జనాజ నమాజు యొక్క ...	31
34	దాని విధానం	31

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం

పరిశుభ్రత మరియు అపరిశుభ్రత:

పరిశుభ్రత కొరకు ఉపయోగపడే నీళ్ళల్లో వర్షపు నీరు, సముద్రపు నీరు. మరియు ఎవరైన ఉపయోగించిన తర్వాత మిగిలిన నీళ్లు ఉపయోగించ వచ్చును. అదే విధంగా శుభ్రమైన విషయము ఏదైన అందులో కలిసి ఆ నీటిలో ఏలాంటి మార్పు రాకుండ దాని అసలు రూపములో ఉంటె అవి కూడ ఉపయోగించవచ్చును. కాని ఏదైనా మలినము అందులో కలుషితమై దాని రంగు, రుచి, వాసనలో మార్పు వస్తే అవి ఉపయోగించకూడదు. మార్పు రాని యెడల పరిశుభ్రత కొరకు అవి ఉపయోగించ వచ్చును. త్రాగిన తరువాత మిగిలిన నీళ్లు కూడ వుజు కొరకు వాడవచ్చును. కాని కుక్క లేక పంది ఎంగిలి చేసిన నీళ్లు వాడరాదు. అది అపరిశుభ్రమయినది. "నజాసత్" అంటేమిటి? ఏ విషయముతోనైతే పరిశుభ్రతగా నుండి అది ఏ చోటనైనా అంటినచో కడుగుట ఒక ముస్లింపై విధి అవుతుందో దానినే "నజాసత్" అందురు. రక్తం లాంటిది అగపడే ఏ "నజాసత్" అయిన శరీరానికి లేదా బట్టలకు అంటినచో వాటిని కడుగుట వాజిబ్ అవుతుంది. కడిగిన తరువాత దాని గుర్తు ఉన్నచో, అది తొలగడం కూడ అతి కష్టంగా ఉన్నచో పరవ లేదు.

ఒక వేళ "నజాసత్" అగుపడనిదిగా ఉంటే దాన్ని కడిగితే చాలు. అది ఒక్క సారి అయినా సరే.

నేల పై పడిన "నజాసత్" నీళ్లు పారించినచో శుభ్రమగును. "నజాసత్" పారునది (పలుచగ) ఉంటె అది ఎండిపోయినచో నేల శుభ్రమగును. ఒక వేళ పారనిది (గడ్డకట్టనదిగా) ఉంటే దాన్ని తీసి పడేసిన తరువాతనే అది శుభ్రమగును.

"నజాసత్" ఆదేశాలు:

1: మనిషికి ఏదో ఒక విషయము అంటింది కాని అది "నజాసతే"నా కాదా అని తెలియనప్పుడు దాని గురించి పరిశోధన చేయుట అక్కర లేదు. అలాగే దాన్ని కడుగుట కూడ ముఖ్యము లేదు.

2: ఒక మనిషి నమాజ్ చదివిన తరువాత శరీరములో లేక ధరించిన దుస్తుల లో "నజాసత్" చూసాడు. ఆ విషయము అతనికి నమాజుకు ముందు తెలియదు, లేదా తెలుసు, కాని మరచి పోయాడు. అలాంటప్పుడు అతని నమాజ్ అయినట్టె.

3: "నజాసత్" పడిన చోటు తెలియకుండ ఉంటె పూర్తి బట్టను కడగాలి.

4: "నజాసత్" యొక్క వివరాలు:

A: "వది" తెల్లటి చిక్కని ద్రవ పదార్థము అది మూత్రము తరువాత వెలు వడుతుంది.

B: "మజి" తెల్లటి జిగటగల పదార్థము. అది భార్యభర్తల సరసాలాడడముతో వెల్తుంది. ఈ "నజాసత్" శరీరముపై లేక దుస్తులపై పడినచో కడుగ వలెను. "మని" (ఇంద్రియము) అది శుభ్రమైనదే, అయినా అది పచ్చిగా ఉన్నప్పుడు కడుగుట, ఎండినచో నలుచుట సరిపోవును.

C: తినుటకు యోగ్యము లేని జంతువుల మలమూత్రము అపరిశుభ్రము. యోగ్యమున్న జంతువుల మలమూత్రము అపరిశుభ్రము కాదు.

మల మూత్ర విసర్జన:

మల మూత్ర విసర్జన పద్ధతులు:

1: మరుగు దొడ్డిలో ఎడమ కాలుతో ప్రవేశిస్తూ ప్రవేశముకు ముందే "బిస్మిల్లాహి అల్లాహుమ్మ ఇన్నీ అఊజు బిక మినల్ ఖుబుసి

వల్ ఖబాఇసి" చదువ వలెను. భావం: అల్లాః పేరు తో, ఓ అల్లాః నేను దుష్ట జిన్నాతు స్త్రీ పురుషుల నుండి నే శరణు జొచ్చుచున్నాను. (బుఖారి, ముస్లిం).

((أَللّٰهُمَّ إِنِّي أَعُوذُ بِكَ مِنَ الْخُبثِ وَالْخَبَائِث))

మరుగు దొడ్డి నుంచి కుడి కాలు ముందు వేస్తు బయటకు వచ్చి "గుఫ్రానక" ((غُفْرَانَكَ)) అనవలెను.

2: అల్లాః పేరుగల ఏ వస్తువుతోటి మరుగుదొడ్డిలోకి ప్రవేశించ కూడదు. ఒక వేళ తీసి పెట్టడంలో నష్టం ఉంటె ఏమి తప్పు లేదు.

3: మైదానములో కూర్చున్నప్పుడు ఖిబ్ల దిశలో వీపుగాని ముఖము గాని ఉంచకుండ కూర్చోవాలి.

4: మనిషి తన మర్మాంగమును ప్రజల నుండి దాచి ఉంచవలెను. ఇందులో ఎలాంటి అలక్ష్యం చేయకూడదు. పురుషుడు తన శరీరములో దాచి ఉంచ వలసిన భాగము నాభి నుండి మోకాళ్ళ వరకు. స్త్రీ నమాజులో అయితే ముఖము తప్ప పూర్తి శరీరమునూ, ఇతర సమయాల్లో పూర్తి శరీరమును దాచి ఉంచవలెను.

5: శరీరముపై మరియు బట్టలపై మల మూత్రము ఏ మాత్రం పడకుండ జాగ్రత్తగా ఉండాలి.

6: మల మూత్ర విసర్జన తరువాత నీటితో శుభ్రం చేసుకోవాలి. నీళ్ళు లేని సమయాన "నజాసత్" దూరము చేయుటకు రాళ్ళు, కాగితము లాంటివి ఉపయోగించ వచ్చును. పరిశుభ్రత కొరకు ఎడమ చెయ్యి మాత్రమే ఉపయోగించవలెను.

వుజూ:

వుజూ లేని నమాజు స్వీకరించ బడదు. ప్రవక్త ﷺ చెప్పారు:

((لايقبل الله صلاة أحدكم إذا أحدث حتى يتوضأ)). رواه أبو داود والترمذي

మీలోని అపానవాయువు పోయినవారి నమాజు అతను వుజూ చేసుకునేంత వరకు అల్లాహ్ స్వీకరించడు. (తిర్మిజి: 76, అబూ దావూద్: 60).

వుజూ చేయు పద్ధతి:

క్రమము తప్పకుండ వుజూ చేయడం ముఖ్యము. మరియు నీళ్ళ వృధాగా ఖర్చు చేయక పోవడం "సున్నత్".

1: సంకల్పం నోటితో పలుక కుండ మనుసులోనే చెయ్యాలి. ఒక పని చేయుటకు మనుసులో నిర్ణయించుకోవడమే "నియ్యత్" (సంకల్పం). మళ్లీ "బిస్మిల్లాహ్" అనాలి.

2: రెండు అరచేతులను (మణికట్ల వరకు) మూడు సార్లు కడగాలి. (చూడండి చిత్రము: 2).

3: మూడు సార్లు నోట్లో నీళ్ళ తీసుకొని పుక్కిలించి, ముక్కులో నీళ్ళ ఎక్కించి శుభ్రము చెయ్యాలి. (చూడండి చిత్రము: 3,4).

4: ముఖము మూడు సార్లు కడగాలి. అడ్డము లో కుడి చెవి నుండి ఎడమ చెవి వరకు. నిలువులో నొసటి మెదటి భాగము నుండి గదువ క్రింది వరకు. (చూడండి చిత్రము: 5).

5: రెండు చేతులు మూడు మూడు సార్లు కడగాలి. వ్రేలు మొదటి భాగము నుండి మోచేతుల వరకు. ముందు కుడి చెయ్యి తరువాత ఎడమ చెయ్యి. (చూడండి చిత్రము: 6).

6: ఒక సారి తల "మసా" చెయ్యాలి. రెండు చేతులను తడి చేసి తల మొదటి భాగము నుండి వెనుక మెడ వరకు తీసుక వెల్లి మళ్లి వెనుక నుండి మొదటి వరకు తేవలెను. (చూడండి చిత్రము: 7).

7: ఒక సారి రెండు చెవుల "మసా" చెయ్యాలి. అది ఇలా: రెండు చూపుడు వ్రేళ్లతో చెవి లోపలి భాగములో, బొటన వ్రేళ్ళతో పై భాగమును తుడువ వలెను. (చూడండి చిత్రము: 8).

8: రెండు కాళ్ళను వ్రేళ్ల నుండి చీల మండల వరకు మూడేసి సార్లు కడగాలి. ముందు కుడి తరువాత ఎడమ. (చూడండి చిత్రము: 9).

9: ఆ తరువాత ఈ దుఆ చదవాలి. అష్‌హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లా షరీక లహూ వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వ రసూలుహూ.

వుజు విధానాన్ని క్రింది చిత్రాలలో చూడండి



మేజోళ్ళపై "మసా" చేయడం:

ఇస్లాము ధర్మము యొక్క గొప్పతనం మరియు అందులో ఒక సులువైన విషయమేమనగా మేజోళ్ళ పై "మసా" చేయుటకు అనుమతించిది. ప్రవక్త ﷺ చేసారని ఆధారము ఉంది. దాని పై "మసా" చేయుటకు ఒక నింబధన ఏమనగ వుజూ చేసిన తరువాత అవి తొడిగి యుండాలి. "మసా" మేజోళ్ళ, పై భాగమున చెయ్యాలి. క్రింది భాగములో కాదు. "మసా" యొక్క గడువు గృహనివాసికి (ముఖీం) ఒక రాత్రింబగలు మరియు ప్రయాణికునికి మూడు రేయింబవల్లు. "మసా" గడువు తీరిపోయిన మరియు "మసా" చేసిన తరువాత అవి తేసినా, లేక "జనాబత్" (స్వప్నస్థలనము లేక భార్యతో సంభోగించడము) జరిగినా "మసా" భంగమగును. "జనాబత్" గుసుల్ చేయుటకు అవి తప్పనిసరిగా తీయ వలసిందే.

వుజూ భంగము చేయు కార్యాలు:

మలమూత్రపు దారితో ఏది బహిర్గతమైనా వుజూ భంగమగును. ఉదా: మల మూత్రములు, అపానవాయువు, "మని", "మజీ", "వదీ". "మని" వెలు వడుతే గుసుల్ చేయడం విధి అగును. అదే విధముగ నిద్రించడము, ఏమి అడ్డు లేకుండా మర్మాంగమును చేతితో ముట్టుకొనుట, ఒంటె మాంసము తినుట మరియు స్పృహ తప్పుట వల్ల కూడ వుజూ భంగమగును.

స్నానము:

నీటితో శరీరమును పరిశుభ్ర పరుచుటనే "గుసుల్" అందురు. అందులో పుక్కిలించడము ముక్కులో నీళ్లు ఎక్కించడము కూడ కలిగియున్నాయి. ఐదు విషయాల వల్ల స్నానం చేయడం విధి అగును:

1: నిద్రలో నున్న, మెలుకువలో నున్న స్త్రీలకు గాని పురుషులకు గాని "షహ్వత్" (కామము)తో "మని" వచ్చునప్పుడు. షహ్వత్ లేకుండ వస్తె

స్నానం చేయునక్కర లేదు. స్ఖలనమైనట్టు కలగని "మని" అగపడకుంటె స్నానం చేయుట విధి కాదు. "మని" చూసినచో స్నానం చెయ్యాలి.

2: మర్మాంగముల కలయిక. అనగ భర్త మర్మాంగము భార్య మర్మాంగాంలో ప్రవేశించినప్పుడు వీర్యము పడక పోయిన స్నానం చేయుట విధి అగును.

3: హైజ్ (బహిష్టు), "నిఫాసు" (ప్రసవించిన తరువాత గల గడువు) ముగిసిన తరువాత.

4: శవానికి (చని పోయిన వారికి) స్నానం చేయించడం వాజిబ్.

5: అవిశ్వాసుడు ఇస్లాము స్వీకరించినప్పుడు.

"జునుబి" పై నిషిద్ధమున్న విషయము:

1: ఖుర్ఆన్ గ్రంధాన్ని ముట్టుకొవడము, తేసుకొవడము. మెల్లగానయినా, శబ్దముతోనయినా, జ్ఞాపక శక్తి తోనైనా లేక గ్రంధములో చూసైనా చదవడం నిషిద్ధము.

2: "జునుబి" మరియు బహిష్టురాలు మస్జిద్‌లో ఆగకూడదు. మస్జిద్ ప్రాంతము నుండి దాటి పోవడం ఏమి తప్పు లేదు.

"తయమ్ముమ్":

ప్రయాణంలో ఉన్నా, ప్రయాణంలో లేకున్నా వుజూ మరియు గుసుల్‌కు బదులుగా క్రింద తెలుపబడిన కారణాలలో ఏ ఒక కారణం సంభవమైన "తయమ్ముం" చేయవచ్చును.

1: అతికష్టంగా వెతికిన తరువాత కూడ నీళ్లు ఉండక పోవడం. ఉండి కూడ వుజూ కొరకు సరిపడక పోవడం. సమీపములోనే నీళ్లు ఉన్నా అక్కడికి వెళ్ళి తేసుకోవడంలో అతని ధన, ప్రాణ నష్టం ఉన్నప్పుడు "తయమ్ముం" చేయ వచ్చును.

2: వుజులో కడుగబడే శరీర భాగాల్లో ఏ ఒక దానికైనా గాయము తగిలి ఉంటె దాన్ని కడగాలి. కడగటం కష్టంగా ఉంటే చెయ్యి తడి జేసి దానిపై "మసా" చెయ్యాలి. అది కూడ బాధకరంగా ఉంటె "తయమ్ముం" చెయ్యాలి.

3: నేళ్లు చాల చల్లగా ఉన్నా లేక వాతవరణం చల్లగా ఉండి నేటి ఉపయోగం ఆరోగ్యానికి హానికరంగా ఉన్నా "తయమ్ముం" చేయ వచ్చును.

4: నేళ్లు ఉన్నా, త్రాగడానికే పరిమితమైనప్పుడు కూడ "తయమ్ముం" చేయ వచ్చును.

"తయమ్ముం" చేయు విధానం:

మనుసులో సంకల్పించుకొని రెండు చేతులు ఒక సారి భూమిపై తట్టి ముఖము పై మళ్లి మణికట్ల వరకు చేతులపై మసా చేయ వలెను. వుజూను భంగము చేయు కార్యాలే తయమ్ముంను కూడ భంగము చేయును. నమాజ్ కు ముందు లేక నమాజ్ మధ్యలో నేళ్లు దొరికినచో తయమ్ముం భంగ-మగును. నమాజ్ ముగిసిన తరువాత నేళ్లు లభిస్తే ఆ నమాజ్ అయినట్టే.

నమాజ్:

1: నమాజ్ ఇస్లాము యొక్క మూల స్థంబాలలో రెండవది. అది ప్రతీ తెలివిగల ఈడు వచ్చిన స్త్రీ పురుషునిపై విధి యుంది. నమాజ్ చదవని-వాడు కాఫిరవుతావుడని ధర్మ జ్ఞానులు ఏకీభవించారు. ప్రళయదినమున మానవుని మొదటి తీర్పు దాని గురించే అగును.

2: రేయింబవళ్ళో ఐదు పూటలు మస్జిద్ లో సామూహికంగా నమాజ్ చదవడం పురుషులపై విధి యుంది. అవి: ఫజ్ర్, జొహ్ర్, అస్ర్, మగ్రిబ్, ఇషా. ముస్లిం పూర్తి శాంతితో, నెమ్మదిగా మస్జిద్ కు వచ్చి కూర్చునేకి ముందు రెండు రకాతుల నమాజు చేయ వలెను.

3: "సౌఅత్" (శరీరములో దాచి ఉంచ వలసిన భాగాము)ను నమాజులో వస్త్రములతో దాచి ఉంచడము తప్పనిసరి. పురుషుడు నాభి నుండి చీల మండల వరకు. స్త్రీ ముఖము తప్ప పూర్తి శరీరము. నమాజ్ అంగీకారానికి ఖిబ్లా దిశలో నిలుచుండుట కూడ ఒక నిబంధన.

4: ప్రతి నమాజ్ దాని సమయములోనే చదువుట విధియై ఉంది. ముందు చదువుట సమ్మతం కాదు. సమయము దాటి చదవడం నిషిద్ధము.

నమాజ్ సమయాలు:

జొహ్ర్ సమయము: తల నుండి పొద్దు వాలినప్పటి నుండి ప్రతి వస్తువు యొక్క నీడ దానంత అయ్యే వరకు.

అస్ర్ సమయము: ప్రతి వస్తువు యొక్క నీడ దానంత అయినప్పటి నుంచి సూర్యాస్తమయము వరకు.

మగ్రిబ్ సమయము: సూర్యాస్తమయమైన తరువాత నుండి ఎర్రని కాంతి పోయే అంత వరకు.

ఇషా సమయము: ఎర్రని కాంతి పోయిన తరువాత నుండి అర్థ రాత్రి వరకు.

ఫజ్ర్ సమయము: ఉషోదయము నుండి సూర్యోదయము వరకు.

నమాజ్ విధానము:

ప్రతి ముస్లిం పూర్తి శాంతి, భయబీతితో నమాజ్ చదవాలి.

1: ఖిబ్లా దిశలో పూర్తి శరీరముతో మరియు పూర్తి శ్రద్ధభక్తులతో నిలబడ వలెను. చూపులు అటూ ఇటు ఉండ కూడదు.

2: ఏ నమాజ్ చదువుతున్నారో దాని సంకల్పం నోటి తో కాక మనసులో చేసుకోవలెను.

3: "తక్‌బీరె త్రహీమ" అల్లాహు అక్బర్ అంటు చేతులు భుజముల వరకు లేదా చెవుల వరకు ఎత్త వలెను. (చూడండి చిత్రము: 1).

4: కుడి అరచేతిని ఎడమ చెయ్యిపై పెట్టి ఛాతిపై కట్టుకోవలెను. (చూ.చి: 2).

5: దుఆయె "ఇస్తిఫ్తాహ్" చదవాలి: "సుబ్‌హానక ల్లాహుమ్మ వ బిహందిక వ తబారకస్ముక వ తఆల జద్దుక వ లాఇలాహ గైరుక".

سُبْحَانَكَ اللَّهُمَّ وَبِحَمْدِكَ وَتَبَارَكَ اسْمُكَ وَتَعَالى جَدُّكَ وَلآ إِلهَ غَيْرُكَ.

భావం: ఓ అల్లాః నీవు పరమ పవిత్రునివి. నీకే సర్వ స్తోత్రములు. నీ నామము అనంత శుభములు కలిగినది. నీ మహిమ చాల ఘనమయినది. నీవు తప్ప ఇతర దైవము లేదు.

6: "అఊజు బిల్లాహి మినష్షతానిర్రజీం" చదవాలి.

أَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطَانِ الرَّجِيم.

7: "బిస్మిల్లా హిర్రహ్ మానిర్రహీం" చదివి, సూరె ఫాతిహ చదవాలి:
అల్ హందు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్. అర్రహ్మా నిర్రహీం. మాలికి యౌమిద్దీన్. ఇయ్యాక నఅ్‌బుదు వ ఇయ్యాక నస్తఈన్. ఇహ్ దినస్సిరాతల్ ముస్తఖీం. సిరాతల్లజీన అన్ అమ్ త అలైహిం. గైరిల్ మగ్ జూబి అలైహిం వలజ్జాలీన్. (ఆమీన్).

بِسْمِ اللهِ الرَّحْمَنِ الرَّحِيمِ، الْحَمْدُ للهِ رَبِّ الْعَالَمِينَ، الرَّحْمنِ الرَّحِيم، مَالِكِ يَوْمِ الدِّين، إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِينُ، اهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيمَ، صِرَاطَ الَّذِينَ أَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوبِ عَلَيْهِمْ وَلاَ الضَّالِّين. (آمين)

8: ఆ తరువాత ఖుర్‌ఆన్‌లో జ్ఞాపకమున్న ఒక సూర (అధ్యాయం) లేక కొన్ని వాఖ్యాలు చదవాలి.

క్రింది చిన్న మూడు సూరాలు జ్ఞాపకము చేసుకోండి.

ఖుల్ హువల్లాహు అహద్ * అల్లా హుస్సమద్ * లమ్ యలిద్ వలమ్ యూలద్ * వలమ్ యకుల్‌లహు కుఫువన్ అహద్.

قُلْ هُوَ اللهُ أَحَدٌ * اللهُ الصَّمَدُ لَمْ يَلِدْ وَلَمْ يُوْلَدْ * وَلَمْ يَكُنْ لَهُ كُفُواً أَحَدٌ.

ఇన్నా అత్‌తైనా కల్ కౌసర్ * ఫసల్లి లిరబ్బిక వన్‌హర్ * ఇన్నా షానిఅక హువల్ అబ్‌తర్.

إِنَّا أَعْطَيْنَاكَ الْكَوْثَر * فَصَلِّ لِرَبِّكَ وَانْحَرْ * إِنَّا شَانِئَكَ هُوَ الأَبْتَر.

వల్ అస్ర్ * ఇన్నల్ ఇన్‌సాన లఫీ ఖుస్ర్ * ఇల్లల్లజీన ఆమనూ వ అమిలుస్సాలిహాతి వతవా సౌబిల్ హఖ్ఖి వతవా సౌబిస్సబ్‌ర్.

وَالْعَصْرِ * إِنَّ الإِنْسَانَ لَفِي خُسْرٍ * إِلاَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَتَوَاصَوْا بِالْحَقِّ وَتَوَاصَوْا بِالصَّبْرِ.

9: చేతులు భుజముల వరకు ఎత్తి "అల్లాహు అక్బర్" అంటు రుకూ చెయ్యాలి. రుకూలో అరచేతులతో మోకాళ్ళను పట్టుకోని "సుబ్‌హాన రబ్బియల్ అజీం" మూడు మార్లు అనాలి.(చూ.చి.3)

سُبْحَانَ رَبِّيَ الْعَظِيم

10: రుకూ నుంచి తల లేపుతూ "సమిఅల్లాహు లిమన్ హమిదహ్" అంటు భుజముల వరకు చేతులు ఎత్తాలి.

سَمِعَ اللهُ لِمَنْ حَمِدَه

"ముఖ్తది" "సమిఅల్లాహు లిమన్ హమిదహ్"కు బదులుగా "రబ్బనా వ లకల్ హమ్‌ద్" ((رَبَّنَا وَلَكَ الْحَمْد)) అనాలి.

11: రుకూ తరువాత నిలబడి ఉన్న ఈ సమయములో ఈ దుఆ కూడ చదువ వచ్చును: "రబ్బనా వ లకల్ హమ్దు, మిల్ ఉస్సమావాతి వ మిల్ ఉల్ అర్ జి వ మిల్ ఉ మాషిఅ్ త మిన్ షైఇమ్ బఅ్ దు"

رَبَّنَا وَلَكَ الْحَمْد، مِلْءُ السَّمَاوَاتِ وَمِلْءُ الأَرْضِ وَمِلْءُ مَا شِئْتَ مِنْ شَيْءٍ بَعْد.

భావం: ఓ మా ప్రభువా! నీకే ఆకాశముల నిండుగాను, భూమి నిండుగాను, అవి గాక నీవు కోరిన వస్తువుల నిండుగను స్తుతి గలదు.

12: "అల్లాహు అక్బర్" అంటు మెదటి సజ్దాలో వెల్లాలి. ఏడు అంగముల పై సజ్దా చెయ్యాలి. (1) నొసటి, ముక్కు, (2,3) రెండు అరచేతులు, (4,5) రెండు మొకాళ్ళు, (6,7) రెండు పాదముల వ్రేళ్లు. చేతులను పక్కలనుంచి దూరముంచాలి. కాళ్ళ వ్రేళ్లను ఖిబ్లా దిశలో ఉంచి, సజ్దాలో "సుబ్ హాన రబ్బి-యల్ అఅ్ లా" మూడు మార్లు చదువుట సున్నత్. ఒక్కసారి చదువుట యోగ్యం. (చూడండి చిత్రం: 4).

سُبْحَانَ رَبِّيَ الأَعْلَى

13: "అల్లాహు అక్బర్" అంటు సజ్దా నుండి తలెత్తి ఎడమ పాదముపై కూర్చోవాలి. కుడి కాలు పాదమును నిలబెట్టాలి. కుడి చెయ్యి కుడి మోకాలుకు దగ్గరగా తోడపై, ఎడమ చెయ్యిని ఎడమ మోకాలుకు దగ్గరగా తోడ పై ఉంచి ఈ "జల్సా" (రెండు సజ్దాల మధ్య బైఠక్)లో ఈ దుఆ చదవాలి: "రబ్బిగ్ ఫిర్ లీ వర్ హమ్ నీ వహ్ దినీ వర్ జుఖ్ నీ వజ్ బుర్ నీ వఆఫినీ". (చూడండి చిత్రం: 5,6,7).

رَبِّ اغْفِرْلِي وَارْحَمْنِي وَاهْدِنِي وَارْزُقْنِي وَاجْبُرْنِي وَعَافِنِي.

14: రెండవ సజ్దా మొదటి సజ్దా మాదిరిగా చేసి, సజ్దాలో అదే దుఆ చదవాలి.

15: "అల్లాహు అక్బర్" అంటు రెండవ సజ్దా నుండి లేస్తూ నిలబడి రెండవ రకాత్ మెదటి రకాత్ మాదిరిగా చదివి, దుఆయె ఇస్తిఫ్తాహ్ తప్ప అన్నియు

చదివి, రెండవ రకాత్ లోని రెండవ సజ్దా నుండి "అల్లాహు అక్బర్" అంటు లేస్తూ, కూర్చొని "తషహ్హుద్" చదవాలి. "అత్తహియ్యాతు లిల్లాహి వస్సలవాతు వత్తయ్యిబాతు, అస్సలాము అలైక అయ్యుహన్న-బియ్యు వ రహ్మతుల్లాహి వబరకాతుహు, అస్సలాము అలైనా వ అలా ఇబాదిల్లా హిస్సాలిహీన్, అష్ హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వ అష్ హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు. అల్లాహుమ్మ సల్లి అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మ-దిన్ కమా సల్లైత అలా ఇబ్రాహీమ వఅలా ఆలి ఇబ్రాహీమ ఇన్నక హమీదుమ్ మజీద్. వ బారిక్ అలా ముహమ్మదివ్ వఅలా ఆలి ముహమ్మదిన్ కమా బారక్ త అలా ఇబ్రాహీమ వ అలా ఆలి ఇబ్రా-హీమ ఇన్నక హమీదుమ్ మజీద్. అఊజు బిల్లాహి మిన్ అజాబి జహన్నమ వ మిన్ అజాబిల్ ఖబ్ర్, వ మిన్ ఫిత్నతిల్ మహ్ యా వల్ మమాత్, వ మిన్ ఫిత్నతిల్ మసీహిద్ దజ్జాల్". తరువాత ఇహపరలోకాల మేలు కొరకు ఏ దుఆనైన చదువ వచ్చును.

اَلتَّحِيَّاتُ لِلّٰهِ وَالصَّلَوَاتُ وَالطَّيِّبَاتُ، اَلسَّلاَمُ عَلَيْكَ أَيُّهَا النَّبِيُّ وَرَحْمَةُ اللهِ وَبَرَكَاتُهُ، اَلسَّلاَمُ عَلَيْنَا وَعَلَى عِبَادِ اللهِ الصَّالِحِين، أَشْهَدُ أَن لاَّ إِله إِلا الله وَأَشْهَدُ أَن مُحَمَّداً عَبْدُه وَرَسُولُه، اَللّٰهُمَّ صَلِّ عَلَى مُحَمَّدٍ وَ عَلَى آلِ مُحَمَّدٍ، كَمَا صَلَّيْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيد. وَبَارِكْ عَلَى مُحَمَّدٍ وَعَلَى آلِ مُحَمَّدٍ كَمَا بَارَكْتَ عَلَى إِبْرَاهِيمَ وَعَلَى آلِ إِبْرَاهِيمَ إِنَّكَ حَمِيدٌ مَجِيد. أَعُوذُ بِاللهِ مِنْ عَذَابِ جَهَنَّمَ وَمِنْ عَذَابِ الْقَبْرِ، وَمِنْ فِتْنَةِ الْمَحْيَا وَالْمَمَاتِ، وَمِنْ فِتْنَةِ الْمَسِيحِ الدَّجَّال.

భావం: నా వాక్కు సంబంధమయిన, దేహ సంబంధమయిన, ధన సంబంధ-మయిన ఆరాధనలన్నియు అల్లాహ్ కొరకే యున్నవి. ఓ ప్రవక్తా! ﷺ మీపై అల్లాహ్ యొక్క శాంతి, కరుణ మరియు ఆయన శుభములు కురువుగాక.

మాపై మరియు అల్లాః యొక్క మహా భక్తులపై శాంతి కురువుగాక. అల్లాః తప్ప వేరు ఆరాధ్య దైవం లేదని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. మరియు ముహమ్మద్ ﷺ అల్లాః యొక్క దాసుడు, సందేశహరుడని సాక్ష్యమిస్తున్నాను. ఓ అల్లాః నీవు ఇబ్రాహీం ﷺను, వారి కుటుంబికులను కరుణించునట్లు హజ్రత్ ముహమ్మద్ ﷺ గారిని, వారి కుటుంబికులను కరుణించు. నిశ్చయముగా నీవు స్తోత్రార్హుడవును, ఘనుడవును. ఓ అల్లాః నీవు ఇబ్రాహీం ﷺ గారికి, వారి కుటుంబికులకు శుభములు దయ చేసినట్లు హజ్రరత్ ముహమ్మద్ ﷺ గారికి, వారి కుటుంబికులకు శుభములు దయ చేయుము. నిశ్చయముగా నీవు స్తోత్రార్హుడవును, ఘనుడవును. నరక శిక్షల నుండి, సమాధి శిక్షల నుండి, బ్రతుకు మరియు చావు కీడు నుండి మరియు దజ్జాల్ మాయ నుండి రక్షింపబడుటకై నీ శరణు జొచ్చుచున్నాను.

16: "అస్సలాము అలైకుం వ రహ్మతుల్లాః" అంటు కుడి వైపున ఎడమ వైపున సలాం తింపాలి. (చూడండి చిత్రము: 8,9).

17: మూడు లేక నాలుగు రకాతుల నమాజ్ చేయునప్పుడు మొదటి తషహ్హుద్ లో కేవలం "అష్హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు, వ అష్హదు అన్న ముహమ్మదన్ అబ్దుహు వ రసూలుహు" వరకే చదివి "అల్లాహు అక్బర్" అంటు చేతులు భుజముల వరకు ఎత్తి నిలబడాలి. మిగిత రకాతులు రెండవ రకాతు విధంగానే చదవాలి. ఇందులో కేవలం సూరె ఫాతిహా సరి పోవును.

18: రెండు రకాతుల నమాజు తప్ప ప్రతి నమాజులోని చివరి తషహ్హుద్ లో కుడి కాలు పాదాన్ని నిలబెట్టి ఎడమ కాలు కుడి కాలు క్రిందికి తీసి పాదాన్ని పరుండ బెట్టి ఎడమ పిరుదును భూమిపై ఆనించాలి. రెండు చేతులను రెండు తోడలపై మొదటి తషహ్హుద్ లో పెట్టిన రీతిలో పెట్టి ఇందులో పూర్తి తషహ్హుద్ చదివి సలాం తింపాలి. (చూడండి చిత్రము: 10).

క్రింద నమాజు విధానాన్ని తెలుపుతున్న
చిత్రములను చూడండి



"మస్బూఖ్"(జమాత్ తో కొన్ని రకాతులు తప్పినవాడు):

(జమాత్ నిలబడిన తరువాత వెనుక వచ్చినవారు) ఇమాం సలాం తింపిన తరువాత తప్పి పోయిన రకాతులు పూర్తి చేసుకోవాలి. ఇమాంతో కలసిన రకాతును మొదటి రకాతుగా లెక్కించాలి. ఇమాం రుకూలో ఉండగా వారితో రుకూలో చేరినా ఆ రకాతు అవుతుంది. ఇమాంతో రుకూ పొంద కుంటె ఆ రకాత్ లెక్కించ కూడదు. వెనక వచ్చిన వారు ఇమాం ఏ స్థితిలో ఉన్న ఆ స్థితిలో కలవాలి. నిలబడి ఉన్నా, రుకూలో ఉన్నా, సజ్దాలో ఉన్నా, ఏ స్థితిలోనున్న అదే స్థితిలో నిలబడి "తక్ బీరె త్రహీమ" అల్లాహు అక్బర్ అంటు కలవాలి. మరో రకాత్ కు ఇమాం నిలబడే అంత వరకు వేచించ కూడదు. రోగి లాంటి దీనుడు తప్ప. (అతను కూర్చుండి కూడ "తక్ బీరె త్రహీమ" అనవచ్చును).

నమాజును భంగము చేయు కార్యాలు:

1: కావలెనని మాట్లాడడం. అది కొంచమైన సరే.

2: పూర్తి శరీరముతో ఖిబ్ల దిశ నుండి పక్కకు మరలుట.

3: అపానవాయువు వెల్లిన మరియు వుజు, స్నానం వాజిబ్ చేయు కార్యము జరిగిన.

4: అనవసరంగా ఎక్కువ చలనము చేయుట. 5: నవ్వుట. అది కొంచమైన.

6: తెలిసి కూడ ఎక్కువ రుకూ, సజ్దాలు, ఖియామ్, జులూసులు చేయడం.

7: తెలిసి కూడ ఇమాంకు ముందు ముందు చేయడం.

నమాజులో మరచి పోవుట. (సజ్దా సహూ):

నమాజులో మొదటి తషహ్హుద్ లాంటి ఏ ఒక వాజిబ్ ను మరచిపోయి తప్పు జరిగితే, ఇలాంటి తగ్గింపు జరిగినప్పుడు దానికి పరిహారంగా సలాం

కు ముందు రెండు సజ్దాలు చెయ్యాలి. నమాజులో హెచ్చింపు (రకాత్ ఎక్కువ చదువుట) జరుగుతే రెండు సలాములు త్రిప్పిన తరువాత రెండు సజ్దాలు చేసి మళ్లీ సలాం త్రిప్పాలి. ఎవరయితే "రుకున్" మరచిపోయారో వారు ఆ రుకున్ అదా చెయ్యాలి. అప్పుడే వారి నమాజు సహీ అగును. మళ్ళీ రెండు సజ్దాలు (సజ్దా సహూ) కూడ తప్పని సరిగా చెయ్యాలి.

నమజ్ యొక్క "వాజిబాత్":

1: మొదటి "తక్ బీరె త్రహీమ" తప్ప అన్ని తక్ బీర్ లు.

2: రుకూ లో "సుబ్ హాన రబ్బియల్ అజీం" అనడం.

3: ఇమాం మరియు ఒంటరిగా నమాజు చేయువారు "సమిఅల్లాహు లిమన్ హమిదః" అనడం.

4: రుకూ నుండి నిలబడి "రబ్బనా వ లకల్ హంద్" అనడం.

5: సజ్దాలో "సుబ్ హాన రబ్బియల్ అల్ లా" అనడం.

6: రెండు సజ్దాల మధ్య "రబ్బిగ్ ఫిర్ లీ" అనడం. 7: మొదటి తషహ్హుద్.

8: మొదటి తషహ్హుద్ కొరకు కూర్చుండుట.

నమాజ్ యొక్క రుకున్ లు:

1: శక్తి ఉన్నప్పుడు నిలబడుట. 2: తక్ బీరె త్రహీమ.

3: ప్రతి రకాతులో ఫాతిహా చదవడం. 4: రుకూ.

5: రుకూ తరువాత నిలబడటం. 6: ఏడు అంగములపై సజ్దా చేయడం.

7: సజ్దా నుంచి లేవడం. 8: రెండు సజ్దాల మధ్య కూర్చోవడం.

9: నమాజ్ శాంతి (ఏకాగ్రత)తో చదవడం. 10: చివరి తషహ్హుద్.

11: చివరి తషహ్హుద్ లో కూర్చోవడం.

12: ప్రవక్త ﷺ పై దరూద్ చదవడం.   13: సలాం తింపడం.

14:ప్రతి రుకున్ అదా చేయడం లో క్రమం పాటించడం.

నమాజ్ తరువాత పఠించ వలసిన దుఆలు:

అస్తగ్ ఫిరుల్లాః, అస్తగ్ ఫిరుల్లాః, అస్తగ్ ఫిరుల్లాః.	اَسْتَغْفِرُ اللّٰه اَسْتَغْفِرُ اللّٰه اَسْتَغْفِرُ اللّٰه.
అల్లాహుమ్మ అంతస్సలాము వమిన్ కస్సలాము తబారక్ త యా జల్ జలాలి వల్ ఇక్రామ్.	اَللهُمَّ أَنْتَ السَّلامُ ومِنْكَ السَّلامُ تَبَارَكْتَ يَا ذَا الجَلالِ وَ الإكْرَامْ
లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లాషరీక లహు, లహుల్ ముల్ కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్.	لا إله إلا الله وَحْدَهُ لا شَرِيكَ لَهُ، لَهُ الْمُلْكُ وَلَهُ الْحَمْدُ وَهُوَ عَلَى كُلِّ شَيْءٍ قَدِير.
అల్లాహుమ్మ లామానిఅ లిమా అత్ తైత వలా ముత్ తియ లిమా మనఅ్ త వలా యన్ ఫఉ జల్ జద్ది మిన్ కల్ జద్దు.	اَللهُمَّ لا مَانِعَ لِمَا أعْطَيْتَ وَلا مُعْطِيَ لِمَا مَنَعْتَ وَلا يَنْفَعُ ذَا الجَدِّ مِنْكَ الْجَدُّ.
లాహౌల వలా ఖువ్వత ఇల్లాబిల్లాః, లా ఇలాహ ఇల్లల్లాహు వలా నఅబుదు ఇల్లా ఇయ్యాః, లహున్నిఅ్ మతు వ లహుల్ ఫజ్ లు వలహుస్సనా ఉల్ హసన్, లాఇలాహ ఇల్లల్లాహు ముఖ్ లిసీన లహుద్దీన్ వలౌ కరిహల్ కాఫిరూన్.	لا حَوْلَ وَلا قُوَّةَ إلاَّ باللهِ، لاَ إلهَ إلاَّ اللهُ وَلاَ نَعْبُدُ إلاَّ إيَّاهُ، لَهُ النِّعْمَةُ وَلَهُ الْفَضْلُ وَلَهُ الثَّناءُ الْحَسَن، لاَ إلَهَ إلاَّ اللهُ مُخْلِصِينَ لَه الدِّينَ وَلَوكَرِهَ الكَافِرون.

పై దుఆ యొక్క భావం: ఓ అల్లాః నేను క్షమాపణ కోరుచున్నాను(3).

ఓ అల్లాః నీవు ఏలాంటి లోపాలు లేనివాడవు. నీవే రక్షణ నొసంగు వాడవు.

ఓ ఘనుడవు, పరమ దాతయువు నీవు శుభములు గలవాడవు.

అల్లాః దప్ప వాస్తవ ఆరాధ్య దైవం ఏది లేదు. ఆయన అద్వితీయుడు. ఆయనకు సాటి మరొకడు లేడు. ఆయనకే అధికారము చెల్లును. ఆయనకే సర్వ స్తోత్రములు గలవు. ఆయనే సర్వ శక్తుడు.

ఓ అల్లాః నీవు నొసంగిన వరాలను ఎవడు అడ్డగింపజాలడు. మరియు నీవు ఇయ్యని దానిని ఎవడు ఇవ్వజాలడు. ధనికుడు తన ధనముతో నీ శిక్షల నుండి తప్పించుకు పోజాలడు.

పాపములను వదలుకొనుట మరియు ప్రార్థించుట అల్లాః దయవలననే కలుగును. అల్లాః దప్ప వేరు పూజ్యుడు లేడు. ఆయన్నే మేము ఆరాధించుచున్నాము. ఆయనే సర్వ అనుగ్రహములు దయ చేయువాడు. అతనికే ఘనత గలదు. ఆయనకే మంచి స్తోత్రములు గలవు. అల్లాః తప్ప వేరు పూజ్యుడు లేడు. చిత్తశుద్ధితో మేము ఆయన్నే పూజించుచున్నాము. ఈ విషయము తిరస్కారులకు నచ్చకున్న సరే.

"లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లాషరీక లహు, లహుల్ ముల్ కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్". ఈ దుఆ ఫజర్, మగ్ రిబ్ తరువాత పది సార్లు చదవడం చాల పుణ్యము.

తరువాత "సుబ్ హానల్లాః", "అల్ హందులిల్లాః", "అల్లాహు అక్బర్", 33, 33 సార్లు చదివి, "లా ఇలాహ ఇల్లల్లాహు వహ్ దహు లాషరీక లహు, లహుల్ ముల్ కు వలహుల్ హందు వహువ అలా కుల్లి షైఇన్ ఖదీర్" తో వంద పూర్తి చెయ్యాలి.

తరువాత "ఆయతుల్ కుర్సి", "ఖుల్ హువల్లాహు అహద్", "ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్", "ఖుల్ అఊజు బిరబ్బిన్నాసి" చదవాలి. ఫజర్ మగ్ రిబ్ తరువాత ఈ మూడు సురాలు: ఖుల్ హువల్లాహు అహద్", "ఖుల్ అఊజు బిరబ్బిల్ ఫలఖ్", "ఖుల్ అఊజు బిరబ్బిన్నాసి" మూడు మూడు సార్లు చదవడం చాల పుణ్యము.

"సున్నతె ముఅక్కద":

ప్రయాణములో గాక ఊరిలో ఉన్న ప్రతి ముస్లిం స్త్రీ పురుషుడు పన్నెండు రకాతులు పాటించడము ఎంతో పుణ్యకార్యము. అవి: జొహర్ కు ముందు నాలుగు, ఆ తరువాత రెండు. మగ్‌రిబ్ తరువాత రెండు. ఇషా తరువాత రెండు. ఫజర్ కు ముందు రెండు. స్వయంగా ప్రవక్త ﷺ ఈ సున్నతులు పాటించేవారు మరియు ఇలా శుభవార్త ఇచ్చారు:

((من صلى اثنتى عشرة ركعة فى يومه وليلته تطوعا بنى له بيت فى الجنة)). مسلم

"ఎవరైతె రాత్రి పగల్లో పన్నెండు రకాతులు అధికముగా చదువుతారో వారికి స్వర్గములో ఒక గృహము నిర్మించబడును".

ప్రవక్త ﷺ సాంప్రదాయములో ఒకటి వితర్, మరొకటి ఫజర్ కు ముందు సున్నతులు. అవి తను ప్రయాణములో ఉన్న, ప్రయాణములో లేకున్న ఎప్పుడు విడనాడ లేదు. ప్రతి ముస్లిం ఆ సాంప్రదాయాన్ని పాటించాలి. వితర్ సమయము ఇషా తరువాత నుండి ఉషోదయము వరకు.

సామూహిక నమాజప్పుడు:

* ఫర్జ్ నమాజ్ జమాత్ నిలబడిన తరువాత మస్జిద్ లో ప్రవేశించి నఫిల్ లేక సున్నత్ చేయుట సమ్మతంకాదు. ముస్లింలో ఉంది ప్రవక్త ﷺ చెప్పారు:

(إذا أقيمت الصلاة فلا صلاة إلا المكتوبة) رواه مسلم

"ఫర్జ్ నమాజ్ నిలబడిన తరువాత ఆ నమాజ్ తప్ప మరో నమాజ్ చేయరాదు".

* "జహరి నమాజ్"లో ముఖ్తది నిశబ్దంగా ఇమాం ఖిరాత్ ను వినాలి. కాని సూరె ఫాతిహ మాత్రం తప్పక చదవాలి. ఎందుకనగ సూరె ఫాతిహ చదవనిచో నమాజ్ కాదు. ప్రవక్త ﷺ ఉపదేశించారు:

సూరె ఫాతిహ చదవనివారి నమాజు కాదు. (బుఖారి, ముస్లిం) .

పంక్తుల విషయము:

* "ముఖ్తది" పంక్తిలో స్థలము పొందనిచో పంక్తుల వెనక ఒంటరిగా నమాజ్ చేయుట ఏ పరిస్థితిలో కూడ జాయిజ్ లేదు. అతనితో ఏ ఒకరయిన పంక్తిలో ఉండి నమాజు చేయుటకు ఒక వ్యక్తిని చూడాలి లేక ఒక వ్యక్తి వచ్చే వరకు వేచి ఉండాలి. ప్రవక్త ﷺ చెప్పారు:

((لا صلاة لمنفرد خلف الصف)). ابن ماجة، أحمد.

"పంక్తుల వెనక ఒంటరిగా చేయు వ్యక్తి యొక్క నమాజు కాదు". (ఇబ్నె మాజ).

వేచి ఉండినప్పటికీ ఏ ఒక్కరిని పొందనిచో వీలుంటె ఇమాం కుడి వైపున నిలబడాలి. లేక ఇమాం సలాం తింపే వరకు వేచి ఉండి (అప్పటికి ఎవరు రాకుంటె) ఇమాం సలాం త్రిప్పిన తరువాత ఒంటరిగా నమాజు చేసు కోవాలి.

* మొదటి పంక్తిలో ఉండి నమాజు చేయుటకు అత్యాశించుట పుణ్యకార్యం. ఎందుకనగ పురుషులకు మేలయిన పంక్తి మొదటిది. అదే విధంగా ఇమాం కుడి ప్రక్కన ఉండుటకు అత్యాశించాలి. ప్రవక్త ﷺ చెప్పారు:

(خير صفوف الرجال أولها، وشرها آخرها. وخير صفوف النساء آخرها، وشرها أولها)

"పురుషులకు మేలయిన పంక్తి మొదటిది. చెడ్డది చివరిది. స్త్రీలకు మేలయిన పంక్తి చివరిది. వారికి చెడ్డది మొదటిది". (ముస్లిం). మరో ఉల్లేఖన:

((إن الله و ملائكته يصلون على الذين يصلون ميامن الصفوف)). رواه أبو داود.

"పంక్తుల్లో కుడి ప్రక్కన ఉండి నమాజు చేయువారిని అల్లాః కరుణిస్తాడు. దేవదూతలు వారి కొరకు దుఆ చేస్తారు". (అబూ దావూద్).

* ప్రవక్త ﷺ గారి ఆదేశం:

(سووا صفوفكم، فإن تسوية الصف من تمام الصلاة) متفق عليه

"మీరు మీ పంక్తులను సరి చేసుకోండి. నమాజు పూర్తి యగుటకు పంక్తులను సరి చేయుట తప్పనిసరి. (బుఖారి, ముస్లిం).

ఈ హదీసు ఆధారంగా పంక్తులను సరి చేయుట ముసల్లీలు దగ్గర దగ్గర నిలబడుట ఆవశ్యకము.

ఖస్ర్:

ఖసర్ అనగ నాలుగు రకాతుల నమాజు రెండు రకాతులు చేయుట. ప్రతి రకాతులో సూరె ఫాతిహ చదవాలి. దానితో పాటు మరో సూర లేక ఖుర్-ఆన్ లోని జ్ఞాపకమున్న సులభమయిన కొన్ని వాఖ్యాలు చదవాలి. మగ్రిబ్ మరియు ఫజ్ర్ మాత్రము ఖస్ర్ చేయకుండ పూర్తి చెయ్యాలి.

ఖస్ర్ నమాజు ప్రయాణికునికి ధర్మమయినది. ప్రయాణికుడు ఖస్ర్ చేయుటయే ఉత్తమము. ఎందుకనగ ప్రవక్త ﷺ ప్రయాణం చేసినపుడల్లా ఖస్ర్ చేసారు. ఏ దూరమును ప్రయాణమనబడునో అది 80 కి.మీ.కు పైగ ఉండాలి. అల్లాః అవిధేయతకు గాకుండ విధేయత కొరకు ప్రయాణం చేసినప్పుడు ఖస్ర్ చేయుట ధర్మం.

నగర గృహాలను దాటిన తరువాత నుండి ఖసర్ ప్రారంభించి నగరానికి తిరిగి వచ్చే అంత వరకు ఖస్ర్ చేయవచ్చును. ఇలా ప్రయాణం ఎన్ని రోజులయినా సరే. కాని ఒక వేళ ప్రయాణం చేసిన ఊరిలో నాలుగు లేక అంతకన్న ఎక్కువ రోజులు నిలువాలని ముందే నిశ్చయించుకుంటె ఖస్ర్ చేయకూడదు. పూర్తి నమాజు చెయ్యాలి.

ప్రయాణములో నఫిల్ మరియు సున్నతులు వదల వచ్చును. కాని ఫజ్ర్ సున్నతు మరియు విత్ర్ తప్పకుండ చదవాలి. అవి వదలి వేయుట మంచిది కాదు.

"జమత్":

"జమత్" అనగ ప్రయాణికుడు జొహ్ర్ సమయాన జొహ్ర్ తరువాత వెంటనే అస్ర్ చేయుట. దీన్ని "జమత్ తఖ్దీం" అంటారు. లేక అస్ర్

సమయాన (జొహ్ర్, అస్ర్) రెండు నమాజులు చేయుట. దాన్ని "జమత్ తాఖీర్" అంటారు.

ప్రయాణికుడు మగ్రిబ్ సమయాన మగ్రిబ్ తో ఇషాను కలిపి "జమత్ తఖ్ దీం" చేయుట లేక ఇషా సమయాన మగ్రిబ్ ను కలిపి "జమత్ తాఖీర్" చేయుట కూడ సమ్మతం. ఇలా ప్రవక్త ﷺ తబూక్ ప్రయాణించినప్పుడు చేసారని రుజువయినది. (బుఖారి, ముస్లిం).

ప్రయాణికుడు "జమత్"తో పాటు నాలుగు రకాతుల నమాజు ఖస్ర్ చేసి రెండు రకాతులు చేయవచ్చును.

అదే విధంగా గ్రామ నివాసులు కూడ "ఖస్ర్" చేయకుండ "జమత్" చేయ వచ్చును. అది వర్షము కురిసినప్పుడు లేక చలి ఎక్కువ ఉన్నప్పుడు లేక తూఫాను గాలి ఉండి "ముసల్లి"లకు మస్జిద్ వెళ్లడం కష్టంగా ఉన్నప్పుడు. ప్రవక్త ﷺ ఒక సారి వర్షము కురిసిన రాత్రి మగ్రిబ్ మరియు ఇషా నమాజులు కలిపి చేసారు. (బుఖారి).

అదే విధంగా వ్యాదిగ్రస్తుడు ప్రతి నమాజు దాని సమయమున పాటించుట కష్టంగా ఉన్నప్పుడు రెండు నమాజులు కలిపి చేయ వచ్చును.

వ్యాది గ్రస్తుని నమాజు:

రోగికి నిలబడి నమాజు చేయు శక్తి లేనిచో, దేనికయిన ఆనుకొని నమాజు చెయ్యాలి. ఆ శక్తి కూడ లేనిచో కూర్చుండి చేయాలి. కూర్చుండి చేయు శక్తి లేనప్పుడు ప్రక్కన పరుండుకొని చెయ్యాలి. ఆ శక్తి కూడ లేనప్పుడు వెల్లకిల పరుండుకొని పాదములను ఖిబ్ల వైపున ఉంచి నమాజు చెయ్యాలి. సజ్దాలో రుకూ కన్న కొంచము ఎక్కువ తలను వంచాలి. రుకూ, సజ్దా చేయు శక్తి లేనప్పుడు తలతో ఇషార చెయ్యాలి. ఏ పరిస్థితిలోనయిన నమాజు విడనాడకూడదు. బుఖారిలో ఉంది ప్రవక్త ﷺ చెప్పారు:

(صل قائما، فإن لم تستطع فقاعدا، فإن لم تستطع فصل على جنبك، فإن لم تستطع فمستلقيا) رواه البخاري.

"నీవు నిలబడి నమాజు చెయ్యి. శక్తి లేనిచో కూర్చుండి. ఆ శక్తి లేనిచో ప్రక్కన పరుండుకొని. ఆ శక్తి కూడ లేనిచో వెల్లకిల పరుండుకొని నమాజు చెయ్యి.

జుమా నమాజు:

జుమా నమాజ్ వాజిబ్ ఉంది. అది చాల గొప్ప దినము. వారము రోజుల్లో అది చాల ఘనత గల రోజు. అల్లాః ఆదేశం:

﴿يَاأَيُّهَا الَّذِينَ آمَنُوا إِذَا نُودِيَ لِلصَّلَاةِ مِن يَوْمِ الْجُمُعَةِ فَاسْعَوْا إِلَى ذِكْرِ اللهِ وَذَرُوا الْبَيْعَ ذَلِكُمْ خَيْرٌ لَكُمْ إِنْ كُنتُمْ تَعْلَمُونَ﴾ الجمعة: ٩

﴿ఓ విశ్వాసులారా! శుక్రవారము నాడు నమాజుకు గాను పిలువ బడినప్పుడు మీరు అల్లాః ధ్యా ండి. వ్యాపారమును వదలిపెట్ట-ండి. మీకు తెలిసియున్నచో ఇది మీకు చాల మేలయినది. (62: జుమా: 9).

జుమా ప్రత్యేకతలు:

స్నానం చేయుట, శుభ్రమైన మంచి దుస్తులు ధరించుట, దుర్వాసన నుండి అతి దూరంగానుండుట ఈ నాటి ప్రత్యేక ధర్మాలు.

జుమ ప్రత్యేకతల్లో: జుమా నమాజు కొరకు మస్జిద్ కు శీఘ్రముగ వెల్లాలి. ఇమాం వచ్చే వరకు నఫిల్ నమాజుల్లో, ఖుర్ఆన్ పారాయణం, దైవ స్మరణములో సమయాన్ని గడపాలి. ఖుత్బ సమయంలో ఏ పని చేయకుండ నిశబ్దంగా ఉండాలి. ఖుత్బ సందర్భములో నిశబ్దంగా ఉండనివారు వృధా పని చేసిన వారవుతారు. వృధా పని చేసిన వారికి జుమా ఫలితము లభించదు. ఖుత్బ సందర్భములో మాట్లాడుట నిశిద్ధం.

జుమ ప్రత్యేకతల్లో: ఈ రోజు సూరె కహఫ్ పారాయణం పుణ్యకార్యం. ప్రవక్త ﷺ ఆదేశం:

(مَنْ قَرأَ سُورَةَ الْكَهْفِ يَوْمَ الْجُمُعَةِ سُطِعَ لَهُ نُوْرٌ مِنْ تَحْتِ قَدَمِهِ إِلَى عَنَانِ السَّمَاءِ)

"జుమా రోజున సూరె కహఫ్ చదివిన వారికి వారి పాదముల నుండి ఆకాశం వరకు కాంతి ప్రకాశిస్తుందును. (హాకిం, బైహఖి).

ఇమాం ఖుత్బ ఇస్తుండగా మస్జిద్ లో ప్రవేశించువారు రెండు రకాతులు "తహియ్యతుల్ మస్జిద్" సంగ్రహముగా చేసుకునేంత వరకు కూర్చో కూడదు. ప్రవక్త ﷺ ఆదేశం:

(إِذَا جَاءَ أَحَدُكُمْ وَقَدْ خَرَجَ الْإِمَامُ فَلْيُصَلِّ رَكْعَتَيْنِ وَلْيَتَجَوَّزْ فِيْهِمَا)

"మీలో ఒకరు మస్జిద్ లో ప్రంవేశించినప్పుడు ఇమాం ఖుత్బ ఇస్తున్నచో రెండు రకాతులు సంగ్రహముగా చేసుకోవాలి. (ముస్లిం). ఎవరికి సలాం చేయకుండ శాంతముగా కూర్చొని ఖుత్బ వినాలి. ఖుత్బ తనకు తెలిసిన భాషలో కానప్పటికి మౌనంగా ఉండాలి. ప్రక్కలో కూర్చున్న వారితో ముసాఫ (కరచాలణం) చేయకూడదు.

ఇమాంతో జుమా నమాజు యొక్క ఒక రకాతు పొందినవారు జుమాను పొందినట్లు. అబూ హురైర ؓ ఉల్లేఖించిన హదీసులో ఇలా వచ్చి ఉంది: "జుమా యొక్క ఒక రకాతును పొందినతను జుమాను పొందినాడు". (బైహఖి.)

ఒక రకాతుకంటె తక్కువ పొందినతను అనగ ఇమాంతో రెండవ రకాతులోని రుకూ పొందనివాడు అతని జుమా పొయినట్లు. తను జొహర్ నియ్యత్ తో ఇమాం వెనక నమాజులో పాల్గొని ఇమాం సలాం త్రిప్పిన తరువాత జొహ్ర్ నమాజ్ పూర్తి చేసుకోవాలి.

పండుగ నమాజు:

సూర్యోదయము తరువాత సూర్యుడు బల్లెమంత (బారెడంత) పొడుగులో పైకి వచ్చిన తరువాత పండుగ నమాజు సమయము ప్రారంభమగును. ఈదుల్ అజ్‌హా పండుగ కొంచము ముందుగ, రమజాను పండుగ కొంచము ఆలస్యముగా చేయుట మంచిది. రమజాను పండుగకు వెళ్ళే ముందు ఖర్జూరపు పండ్లు తిని వెల్లుట ఈదుల్ అజ్‌హా పండుగ వెళ్ళే ముందు ఏమి తినకుండ వెల్లుట ధర్మము. బురైద ﷺ తెలుపుతున్నారు: "ప్రవక్త ﷺ కొద్దిగ భుజించే అంత వరకు రమజాను పండుగకు వెల్లక పోయేవారు. ఈదుల్ అజ్‌హా పండుగ చేసుకునెంత వరకు ఏమి తినక పోయేవారు". (అహ్మద్).

ఆ రోజు మంచి దుస్తులు ధరించుకొనుట ధర్మం. పండుగ నమాజు రెండు రకాతులు. ఇవి ఖుత్బకు ముందు చెయ్యాలి. అందులో ఇమాం "ఖిరాత్" శబ్దముతో చదవాలి. పండుగ నమాజుకు అజాన్, ఇఖామత్ ఏది లేదు. ముందు "తక్‌బీరె తహ్రీమ" చెప్పి "సనా" చదవాలి. తరువాత ఏడు తక్‌బీర్లు" ప్రతి తక్‌బీర్‌తో చేతులు భుజముల వరకు ఎత్తాలి. తరువాత "అఊజు బిల్లాహి మినష్షైతా నిర్రజీం", "బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీం" మరియు సూరె ఫాతిహ దాని తరువాత ఏదైన సూర చదవాలి. రెండవ రకాతుకు నిలబడిన తరువాత ఐదు "తక్‌బీర్లు" అనాలి. ఇందులో మొదటి రకాతు యొక్క రెండవ సజ్దా నుండి రెండవ రకాతుకు నిలబడుటకు చెప్పిన తక్‌బిరును లెక్కించ కూడదు. (తరువాత ఫాతిహ మరొక సూర చదివి రెండవ రకాతు పూర్తి చెయ్యాలి.)

పండుగ నమాజుకు ముందూ, వెనక సున్నతు, నఫిల్ ఏమి లేవు. ఇమాంతో ఒక రకాతు పొందకుంటె ఇమాం సలాం తింపిన తరువాత పూర్తి చేసుకోవాలి. ఇమాం ఖుత్బ ఇస్తున్న సమయమం లో వచ్చినవారు కూర్చుండి ఖుత్బ వినాలి. ఖుత్బ ముగిసిన తరువాత నమాజు చేసుకోవాలి. ఒకరుంటె ఒంటరిగా చేసుకోవాలి. కొంతమంది ఉంటె జమాతుతో చేసుకోవాలి.

జనాజ నమాజ్:

(من شهد الجنازة حتى يصلى عليها؛ فله قيراط، ومن شهدها حتى تدفن؛ فله قيراطان)

قيل: وما القيراطان؟ قال: (مثل الجبلين العظيمين). متفق عليه

ప్రవక్త ﷺ ఆదేశం: "ఎవరయితే జనాజలో హాజరయి నమాజె జనాజ అయ్యే అంత వరకు ఉంటారో వారికి ఒక "ఖీరాత్" పుణ్యం లభించును. ఎవరైతే దానము చేయబడే అంత వరకు ఉంటారో వారికి రెండు "ఖీరాతుల" పుణ్యం లభించును". "రెండు ఖీరాతులు" అంటె ఏమిటి అని వచ్చిన ప్రశ్నకు "రెండు పెద్ద కొండలంత" అని ప్రవక్త ﷺ జవాబిచ్చారు. (బుఖారి, ముస్లిం).

జనాజ నమాజు యొక్క నిబంధనలు:

"నియ్యత్" (సంకల్పం). ఖిబ్ల దిశకు నిలబడుట. శరీరము పై దుస్తులు ఉండుట. వుజూతో ఉండుట.

దాని విధానం:

పురుషుని శవము ఉన్నప్పుడు ఇమాం (నమాజు చేయించు వ్యక్తి) శవం యొక్క ఛాతి ఎదురుగా నిలబడాలి. స్త్రీ శవము ఉంటె మధ్యలో నిలబడాలి. "ముసల్లీలు" ఇమాం వెనక నిలబడాలి. అల్లాహు అక్బర్ అని అఉజూబిల్లా ......బిస్మిల్లా.....మరియు సూరె ఫాతిహ చదవాలి. మళ్ళి అల్లాహు అక్బర్ అని తషహ్హుద్ లో చదివే దరూదె షరీఫు చదవాలి. మళ్ళి అల్లాహు అక్బర్ అని మయ్యిత్ కొరకు దుఆ చెయ్యాలి: అల్లాహుమ్మగ్‌ఫిర్ లి హయ్యినా వ మయ్యితినా వ షాహిదినా వగాయిబినా వ సగీరినా వకబీరినా వ జకరినా వ ఉన్‌సానా. అల్లాహుమ్మ మన్ అహ్‌యయ్‌తహు మిన్నా ఫ అహ్‌యిహీ అలల్ ఇస్లాం, వమన్ తవఫ్ఫైతహు మిన్నా ఫతవఫ్ఫహు అలల్ ఈమాన్, అల్లాహుమ్మ లా తహ్‌రిమ్నా

అజ్‌రహూ వలా తఫ్తిన్నా బఅ్‌దహు. మళ్ళీ అల్లాహు అక్బర్ అని కొంతసేపు నిలిచి కుడి వైపున ఒక సలాం తింపాలి.

اَللَّهُمَّ اغْفِرْ لِحَيِّنَا ، وَمَيِّتِنَا ، وَشَاهِدِنَا ، وغَائِبنَا ، وَصَغِيرِنَا ، وَكَبِيرنَا ، وَذَكَرِنَا ، وَأُنْثَانَا. اَللّهُمَّ مَنْ أَحْيَيْتَهُ مِناً فَأَحْيِهِ عَلَى الإِسْلاَمِ ، وَمَنْ تَوَفَّيْتَهُ مِنا فَتوَفَّهُ عَلَى الإِيْمَانِ ، اَللّهُمَّ لاَ تحْرِمْنا أَجْرَهُ وَلاَ تَفْتِناً بَعْدَه)

భావం: ఓ అల్లాః మాలో బ్రతికి ఉన్నవారిని, మరణించినవారిని, హాజరుగా ఉన్నవారిని, దూరముగా ఉన్నవారిని, చిన్నలను, పెద్దలను, పురుషులను, స్త్రీలను క్షమింపుము. ఓ అల్లాః మాలో ఎవరిని సజీవంగా ఉంచదలుచుకున్నావో వారిని ఇస్లాముపై స్థిరముగా ఉంచు. మాలో ఎవరిని మరణింపజేయదలిచినావో వారిని విశ్వాసము పై మరణింపజేయుము. ఓ అల్లాః అతని చావు పై మేము వహించిన ఓపిక పుణ్యములు మాకు లేకుండ చేయకుము. అతని చావు పిదప మమ్మల్ని ఉపద్రవము (ఫిత్న)లో పడ వేయకుము.

స్త్రీ యొక్క నాలుగు నెలలు నిండిన గర్భము పడిపోయి, చనిపోయినచో దాని యొక్క జనాజ నమాజు చదవాలి. నాలుగు మాసములు పూర్తికాక ముందు గర్భము పడిపోయి, చని పోయినచో నమాజు చేయకుండ దానము చెయ్యాలి.

وصلى الله وسلم وبارك على نبينا محمد وآله وصحبه أجمعين.